# అభివృద్ధి కోసం ఆశీర్వదించండి

- గిరిజన తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాల జాడేది
- సిద్దిపేట సరసన జనగామను నిలబెడుతా
- కూటిగల్ నల్ల చెరువు అభివృద్ధికి రూ.72 కోట్లు
- బైరాన్‌పల్లి, కూటిగల్ పోరాట చరిత్ర గల గ్రామాలు
- నిధులు ఎట్ల తీసుకురావాలో నాకు బాగా తెలుసు
- బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



మద్దూరు : ఎన్నికల ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 6 : జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ దీవించి పంపిన తనను జనగామ ఎమ్మెల్యేగా ఓటు వేసి ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం ధూళిమిట్ట మండలంలోని రెడ్యానాయక్‌తండా, కూటిగల్, హనుమ తండా, దుబ్బతండా, కొండాపూర్, బెక్కల్, బైరాన్‌పల్లి గ్రామాల్లో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ఓటు అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. జనగామ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే సిద్దిపేట మాదిరిగా జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంట్ మాత్రమే ఇస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలు అంటూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మీరు చెబుతున్న సంక్షేమ పథకాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

**రూ.72 కోట్లతో కూటిగల్ నల్ల చెరువు అభివృద్ధి..**

రూ.72 కోట్లతో కూటిగల్ నల్ల చెరువును అభివద్ధి చేసి, గోదావరి జలాలతో చెరువును నింపి రైతాంగానికి సాగునీరందించనున్నట్లు తెలిపారు. కొండాపూర్ గట్టు మల్లన్న, బెక్కల్ రామలింగేశ్వర ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కొండాపూర్‌లో సొంత ఖర్చులతో దుర్గమ్మ ఆలయాన్ని నిర్మిస్తానన్నారు. బీఆర్‌ఎస్ ప్రభు త్వం ఏర్పడిన తర్వాత నెల రోజుల్లో చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాట్లు చేస్తూ ప్రభుత్వం ప్రకటన చేయనుందని వివరించారు. చేర్యాల ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మేక సంతోశ్‌కుమార్, వరంగల్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గద్దల పద్మానర్సింగరావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బక్క నాగరాజుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చొప్పరి వరలక్ష్మిసాగర్, వంగ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, సర్పంచులు శివలాల్, దోమ బాలమణీబాలకృష్ణ, జాటోత్ రేణుకాఖల్‌రాం, సుజాతాశ్రీనివాస్, బాదావత్ రేఖా శ్రీనివాస్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు బర్మ రాజమల్లయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బండి చంద్రయ్య, బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కర్ర అరుణ, బీఆర్‌ఎస్వై మండల అధ్యక్షుడు బడుగు సాయిలు, మాజీ జడ్పీటీసీలు నాచగోని పద్మావెంకట్‌గౌడ్, పేరం భిక్షపతి, బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షులు తాడెం శ్రీనివాస్, శ్రీనివాస్, నాయకులు దుబ్బుడు వేణుగోపాల్‌రెడ్డి, పుట్ట వెంకట్రమణారెడ్డి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహిళలు

**అడుగడుగునా పల్లాకు జననీరాజనాలు..**

ధూళిమిట్ట మండలం ఏడు గ్రామాల్లో బీఆర్‌ఎస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఉదయం 9 గంటలకు కూటిగల్ సమ్మక్క–సారలమ్మలను పల్లా రాజేశ్వర్‌రెడ్డి దర్శించుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి రెడ్యానాయక్‌తండాకు వెళ్లిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి గిరిజనులు డప్పుచప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. కూటిగల్‌లోకి అడుగుపెట్టిన ఆయనకు రాజేశ్వర్‌రెడ్డికి మహిళలు బొట్టుపెట్టి బతుకమ్మలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. కురుమ కులస్తులు పల్లాకు గొర్రెపిల్లను బహూకరించారు. కూటిగల్‌లో వివిధ పార్టీల నుంచి పలువురు, నాయకులు కార్యకర్తలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.



పల్లా రాజేశ్వర్‌రెడ్డికి బొట్టు పెడుతున్న మహిళలు

## వేణుగోపాలస్వామి భూముల వేలం


చేర్యాల, నవంబర్ 6 : మండంలోని ముస్త్యాల గ్రామ శ్రీవేణుగోపాలస్వామి వారి భూములను మూడు సంవత్సరాలపాటు వ్యవసాయం చేసుకునేందుకు ఈనెల 10న దేవస్థాన ఆవరణలో బహిరంగ వేలం వేయనున్నట్లు ఆలయ ఈవో విశ్వనాథశర్మ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు ముందుగా రూ.2 వేల డిపాజిట్ చెల్లించాలని, హెచ్చుపాటదారుడి డిపాజిట్ తప్ప మిగతా వారి డిపాజిట్ వెంటనే ఇస్తామన్నారు. వేలంలో భూమిని కౌలుకు దక్కించుకున్న వ్యక్తి ఇతరులకు సబ్ లీజుకు ఇవ్వరాదని, ప్రకృతి వైపరీత్యాలు, లాక్‌డౌన్ తదితర కారణాలతో వచ్చే నష్టం దేవాలయానికి సంబంధం లేదన్నారు. దేవస్థానానికి బకాయిలు ఉన్న వారు, ధర్మకర్తలు వేలం పాటలో పాల్గొనేందుకు వీలు లేదన్నారు. దేవస్థానం భూముల్లో ఉన్న చెట్లను నరికి వేయడం, గుంతలు చేయడం, మట్టిని తీయడం వంటి పనులు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసక్తిగల వారు 9493437638 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ‘మల్లన్న’ను దర్శించుకున్న జనగామ కలెక్టర్

చేర్యాల, నవంబర్ 6 : కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామిని సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం వచ్చిన కలెక్టర్‌కు ఆలయ వర్గాలు ఘనస్వాగతం పలికాయి. అనంతరం ఆలయంలో స్వామివారికి కలెక్టర్ ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వామివారి తీర్థప్రసాదాలతోపాటు ఆశీస్సులు అందజేశారు.

## ‘పల్లా’తో జనగామ సమగ్రాభివృద్ధి

చేర్యాల, నవంబర్ 6 : ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గం సమగ్రాభివృద్ధి చెందుతుందని ఆప్కో రాష్ట్ర మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం చేర్యాల మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, ప్రతిపక్ష నాయకులు అధికారం కోసం అసత్య ప్రచారం చేస్తున్నారని, వారిని నమ్మొద్దన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని పదేండ్లపాటు పరుగులు పెట్టించారని, సర్వేలన్నీ బీఆర్‌ఎస్‌కు అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, నాయకులు మంచాల కొండయ్య, శివగారి అంజయ్య, ఎక్బాల్, బీరెడ్డి ఇన్నారెడ్డి, బాబు, కృష్ణమూర్తి, రాజు, భిక్షపతి పాల్గొన్నారు.



చేర్యాలలో ప్రచారం చేస్తున్న రాష్ట్ర ఆప్కో మాజీ చైర్మన్ శ్రీరాములు, పుర్మ వెంకట్‌రెడ్డి

## ఐనాపూర్ చెక్‌పోస్ట్ తనిఖీ

కొమురవెల్లి, నవంబర్ 6 : సాధారణ ఎన్నికల్లో భాగంగా కొమురవెల్లి మండలం ఐనాపూర్ ఎల్లమ్మ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను సోమవారం జనగామ జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీని ఆయన పరిశీలించడంతోపాటు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కొమురవెల్లి తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఆర్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

## ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంతోశ్‌కుమార్

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 6 : మోసపూరిత హామీలతో వస్తున్న ప్రతిపక్ష పార్టీలకు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బీఆర్‌ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోశ్‌కుమార్ సూచించారు. సోమవారం మద్దూరు మండలం వల్లంపట్ల గ్రామంలో బీఆర్‌ఎస్ సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోశ్‌కుమార్ మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని తెలిపారు. నాడు వ్యవసాయం దండగ అంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగలా నిర్వహిస్తున్నదన్నారు. జనగామ ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుమలతామల్లేశం, ఎంపీటీసీ గూళ్ల సత్యకళఆనందం, ఉపసర్పంచ్ మనోహర్, పీఏసీఎస్ డైరెక్టర్ కొండ అంజయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు తుమ్మల సాయిలు, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు గంపల భూపాల్‌రెడ్డి, కొమురవెల్లి మాజీ డైరెక్టర్ చెట్కూరి తిరుపతి, బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పోగుల మమత, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి మాచర్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేటలో ఇంటింటి ప్రచారం

కొమురవెల్లి, నవంబర్ 6 : మండలంలోని కిష్టంపేటలో సర్పంచ్ బీమనపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ పాలనలో గ్రామంలో జరిగిన అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అంతకుముందు గ్రామంలోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు ఆకుల నర్సింహులు, జిల్లా నాయకులు బొంగు రాజేందర్‌రెడ్డి, బొంగు నాగిరెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.